విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 04, మే 2023

ఉద్యోగావకాశాలు కల్పించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం

విశాలాంధ్ర - నంద్యాల : నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాముడు హెచ్చరించారు. ఎఐవైఎఫ్ 64వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నంద్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఐవైఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు రనాత్ యాదవ్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఎఐవైఎఫ్ మాజీ నాయకులు బాబాఫకృద్దీన్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.ఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్య దర్శి నాగరాముడు మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం చేస్తున్న పోరాటాల గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విష్ణు, నాయకులు మహేష్,రవి,శేఖర్, పాల్గొన్నారు.

డోన్ : రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ నరేంద్ర మోడీ అని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.పులి శేఖర్ అన్నారు. ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావదినోత్సవం స్థానిక నక్కి రామన్న భవనం ముందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులిశేఖర్ అరుణ పతకాన్ని ఆవిష్కరించారు. జిల్లా సహాయ కార్యదర్శి జి.విజయ్, మండల సహాయ కార్యదర్శి రంగస్వామి,పట్టణ కార్యదర్శి కె.రాఘవేంద్ర, పట్టణ కన్వీనర్ దివాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాప్, మండల అధ్యక్షులు సిద్ధార్థ,మనోజ్ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బేతంచెర్ల రూరల్ : అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్)64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు మధు కిరణ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భార్గవ్ యన్న, సీపీఐ సీనియర్ నాయకులు ఎర్రగుడి రాముడు లు హాజరై ముందుగా పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కార్యకర్తలు ఎల్ల కృష్ణ శ్రీకర్ విజయ్ ప్రదీప్ సాయి ఏలియా మధు శ్రీరాములు రాముడు సూరి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

విశాలాంధ్ర - పగిడ్యాల : మండల కేంద్రమైన పగిడ్యాలలో బుధవారం137 మే డే వేడుకలు ప్రజా సంఘాల నాయకులు,కార్మికులు, గౌండల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సీపీఐ జిల్లా నాయకులు రఘురాంమూర్తి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజలను బానిసలుగా చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని పిలుపునిచ్చారు. కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను బీజేపీ ప్రభుత్వం నాలుగు కోట్లుగా విభజించి కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చాంద్ భాష, అబ్దుల్ రెహమాన్, ఇబ్రహీం, ఏఐఎస్ఎఫ్ శ్రీను,రఫీ, మస్తాన్ వలి, మజీద్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

స్పందన సమస్యలను త్వరగా పరిష్కరించండి

విశాలాంధ్ర - గడివేముల : మండల కేంద్రమైన గడివేములలో బుధవారం నాడు నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మండల స్థాయిఅధికారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన సమస్యలను పెండింగ్ ఉండకుండా త్వరగా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులను స్కూలు ప్రారంభమయ్యే సమయం లోపు నాడు నేడు పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం గడివేముల ఎస్సీ కాలనీలోస్పెషల్ స్కూల్ నందు జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. ఎస్సీ కాలనీలో స్పెషల్ స్కూల్ కు వెళ్లడానికి రస్తా సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం నందు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించి వారితో కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో 11చోట్ల ఇండ్ల స్థలాలను ఇళ్ల నిర్మాణం కొరకు పంపిణీ చేశారు. కానీ ఒకచోట కూడా ఇండ్ల నిర్మాణం చేపట్టలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కొంతమంది రైతులు నకిలీ పతి విత్తనాలతో పంట వేసి నష్టపోయారని ఈ సంవత్సరం నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోకుండా జాగ్రత్త ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మండలంలో జరుగుతున్న సచివాలయ, రైతు భరోసా, వైఎస్ఆర్ వైద్య భవన నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖకు కలెక్టర్ ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన సచివాలయ ఉద్యోగులు సచివాలయలలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతు భరోసా, ప్రధానమంత్రికిసాన్ పై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి,ప్రభుత్వ వైద్యాధి అధికారి జబీన్,ఏపిఎం ఉస్మాన్, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఉచిత సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం పేదలకు కేటాయించిన 25 శాతం ఉచిత సీట్లకు విద్యార్థులు (ఈడబ్ల్యూ ఎస్) దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారిణి అనురాధ బుధవారం తెలిపారు. చాగల మర్రి పట్టణంలోని ఎంఆర్సి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రెండో విడతలో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 6 నుంచి 15వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో ఉచితంగా ప్రవేశాలు కల్పిస్తామని, విద్యార్థుల తరపున ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు.

పుణ్యక్షేత్రంలో హైకోర్టు జడ్జి పూజలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో లక్ష్మీ నరసింహ స్వామి వారి వైశాఖ నరసింహ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం ఎగువ అహోబిలంలో జ్వాల నరసింహ స్వామి, చెంచులక్ష్మి అమ్మవార్లను హైకోర్టు జడ్జి బందారు శ్యాంసుందర్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి రాకను పురస్కరించుకొని వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. డి.ఎస్.పి వెంకటరామయ్య ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మొక్కజొన్న పంట దగ్ధం

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని గొట్లూరు గ్రామానికి చెందిన దేవి అనే మహిళా రైతుకు చెందిన 2.5 ఎకరాల్లో మొక్కజొన్న పంట ప్రమాదవశాత్తు నిప్పంటుకుని బుధవారం దగ్ధమైంది. గ్రామానికి చెందిన దేవి అనే మహిళా రైతు నాలుగు నెలల క్రితం మొక్కజొన్న పంట సాగు చేశారు. మరో రెండు రోజుల్లో పంటను కోత కోయాలనుకున్న సమయంలో ప్రమాదం ఎలా జరిగిందో తెలియదు.బంధువుల ఇంటికి వెళ్ళిన రైతు పొలానికి వచ్చే సరికి పంటంతా దగ్ధమైంది. సమాచారాన్ని అందుకున్న ఆళ్ళగడ్డ అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు.పంటతో పాటు సమీపంలోని విద్యుత్ మోటారు,పైపులు, స్టాటరు కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.4లక్షల మేర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని భాధిత రైతు కోరుతున్నారు.

టెన్నిస్ క్రికెట్ ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 5వ తేదీన జిల్లాస్థాయి టెన్నిస్ క్రికెట్ జూనియర్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా టెన్నిస్ క్రికెట్ కార్యదర్శి మహబూబ్ భాష తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 5వ తేదీన వారి 10వ తరగతి మార్కులిస్టు జిరాక్సు,ఆధార్ తీసుకుని ఎంపిక పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. ఈనెల 11 నుంచి 13వరకు స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దాదాపీర్ పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ జాతర

విశాలాంధ్ర - బనగానపల్లి : మండల పరిధిలోని క్రిష్ణగిరి మరియు పెద్దరాజుపాలెం గ్రామాల్లో పెద్దమ్మ జాతర గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లికి గ్రామ ప్రజలు జంతుబలులు బోనాలు సమర్పించి తమ ముక్కులు తీర్చుకున్నారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరైనారు. బనగానపల్లె సిఐ ప్రీతం రెడ్డి ఎస్సై నవీన్ బాబు, వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగాకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

▸ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు

విశాలాంధ్ర - డోన్ : విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రవేటికరణకు వ్యతిరేకంగా ధర్నాలు చేస్తే ముందస్తు అరెస్టులు చేస్తారని జిల్లా కార్యదర్శి వి.సుంకయ్య అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపుల భాగంగా బుధవారం మండల కేంద్రాలలో స్థానికంగా నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ధర్నా చేయడానికి వెళ్తున్న ఇంటిదగ్గర అరెస్టు చేస్తారని పోలీస్‌లపై మండిపడ్డారు. సుంకయ్య అరెస్టుకు నిరసనగా...సీపీఐ మండల కార్యదర్శి పులిశేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ధర్నా నిర్వ హించారు. అక్కడకు చేరుకున్న పోలీసులు పులిసేఖర్‌తో పాటు నాయకులు మోట రాముడు, ప్రభాకర్, సుగుణమ్మలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు....: కె. రామాంజనేయులు

రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని రాస్తారోకో కార్యక్రమాలకు పిలుపునివ్వడంతో, రాస్తారోకో కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు తీవ్రంగా ఖండించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. సుంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మోటా రాముడు, సీపీఐ మండల కార్యదర్శి పులిశేఖర్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి ఆర్ సుగుణమ్మ, జిల్లా సమితి సభ్యులు భాష, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ప్రభాకర్ అరెస్టుకు నిరసనగా పట్టణ పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కె. రామాంజనేయులు, ఏఐటయుసి నియోజకవర్గ అధ్యక్షు కార్యదర్శులు పుల్లయ్యలు,అబ్బాస్,మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు బలిదానాలతో స్థాపించినటువంటి ఉక్కు కర్మాగారాన్ని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంప్రైవేటీకరణకు పూనుకుంటున్నదన్నారు. దీనికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు కార్మిక సంఘాలు రాస్తారోకో కార్యక్రమానికి వామపక్ష పార్టీలు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన వ్యక్తం చేసేటువంటి హక్కును హరించి వేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్రంగా వ్యతిరేకిస్తా ఉన్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ నాయకులను, ప్రజాసంఘాల నాయకులను ముందస్తుగా గృహనిర్బంధాలు చేయడం అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల కాలంలో వేగవంతంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణకు పూనుకుంటున్నదని, అందులో భాగంగానే విశాఖఉక్కు ఆంధ్రుల హక్కు 32మంది బలిదానాలతో స్థాపించినటువంటి సంస్థ రైతులు భూములు ఇచ్చారన్నారు. లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సంస్థ రెండు సంవత్సరాలుగా వాళ్ళు నిరసనలు ఉద్యమాలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, నాయకులు సురేంద్ర,ప్రసాద్, మహిళా సమైక్య నాయకురాలు దేవమని, రాజశ్రీ, సాయిలమ్మ,ఏఐవైఎఫ్ నాయకులు విజయ్,రాఘవేంద్ర,దివాకర్,రంగస్వామి, మల్లేష్, మధుశేఖర్, సిద్దు, అన్వర్‌తోపాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

ప్యాపిలి : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ ఆపాలని సీపీఐ నాయకులు ప్యాపిలీలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాద్‌రెడ్డిని కాన్వాయ్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ఏపీ వ్యవసాయకార్మికసంఘం జిల్లా కార్యదర్శి కె రాధాకృష్ణా, సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అడ్డుకుని ఆందోళనకు దిగారు.దీంతో పోలీసులు నాయకులను అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం ప్యాపిలి బస్టాండ్ నందు సీపీఐ ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అదే రహదారిలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కాన్వాయ్ రావడంతో మంత్రి కాన్వాయ్‌కి అడ్డంగా నిలబడి విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు: ప్రైవేటీకరణ ఆపాలని కార్మికులకు న్యాయం జరగాలని నిరసన తెలియచేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. ఆందోళన ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కలచట్ల రాధాకృష్ణ పి. వెంకటేష్ ,పిక్కిలి వెంకటేశులు మాట్లాడుతూ రాష్ట్రంలో 800 రోజుల నుండి 32 వేల మందికి ఉపాధి కల్పించే విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ నుండి కాపాడాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టామని నరేంద్ర మోడీ ప్రభుత్వం పరిశ్రమలను అమ్మి వేసి కార్మికుల కడుపు కొడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరసన కు రాష్ట్రంలో మద్దతు తెలుపుతున్నాయి కానీ పార్లమెంటులో ఒక్క మాట కూడా మాట్లాడ లేదు 32మంది లోకసభ, రాజ్యసభ సభ్యులు ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడకపోవడం సిగ్గుచేటని వారు విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి ప్రైవేటీకరణ ఆపాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని వారు హెచ్చరించారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు చేత అక్రమ అరెస్టులు చేయించి ఉద్యమాలను ఆపాలని చూస్తే సహించ బోమని ప్రజా పోరాటాలకు ప్రజల మద్దతు ఉన్నంతకాలం ఎర్రజెండాను ఆపలేరని రంగనాయుడు అన్నారు. సీపీఐ నాయకుల ఇండ్ల దగ్గర వెళ్లి పోలీసులు అనవసరంగా హౌస్ అరెస్టులు చేయడం,నోటీసులు ఇవ్వడం ,భయపెట్టడం రాష్ట్ర ముఖ్యమంత్రి దివాలా కోరుతనానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్యాపిలి నాయకులు రాము, రాఘవేంద్ర, పి.ఆనంద్ కొత్తకోట శ్రీనివాసులు, చిన్నతుమ్మ గురుదు,సంజీవ,తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు రూరర్ : విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ముందర సిపిఐ, సీపీఎంల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. సీపీఐ తాలూకా కార్యదర్శి కె.శ్రీనివాసులు,సీపీఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి నరసింహనాయక్, సీపీఎం నాయకులు ఎం. రజాక్, మాభాష, సుధాకర్, వీరన్న, డి.రామ్‌నాయక్, ఏ.సురేంద్ర,షేక్ ఇస్మాయిల్,, సద్దాం హుస్సేన్, సీపీఐ నాయకులు ప్రతాప్ అతావుల్లా, అహమ్మద్ హుస్సేన్,చాంద్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల : రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని రాస్తారోకో కార్యక్రమాలకు పిలుపునిస్తే రాస్తారోకో కార్యక్రమాలకు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం వారికి తగదని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన సీపీఐ నాయకులను వెంటనే విడుదల చేయాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు చెన్నయ్య డిమాండ్ చేశారు. గోస్పాడు బస్టాండ్ ఆవరణంలో రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మౌలా, నాగరాజు రంగడు, చరణ్, ప్రవీణ్ నారాయణ తెల్లపూరు రాజు కాశీం శేఖర్ చంద్ర కాంత్ సత్యం ఉద్దండు మిగతా నాయకులు పాల్గొన్నారు.

బనగానపల్లి: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ,ఏఐటీయూసీ, సిఐటియు, పిలుపులో భాగంగా వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలో భాగంగా సీపీఐ ఏఐటీయూసీ, సిఐటియు, కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో బనగానపల్లి పట్టణంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు.సిపిఐమండల కార్యదర్శి ఏ సుబ్బారెడ్డి, ఏఐటీయుసి జిల్లా ఏఐటీయుసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ డి.శివ బాలకృష్ణ,జిల్లా ప్రజానాట్య మండలి సమితి అధ్యక్షుడు ఏ.శివయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, సీపీఐ మండల నాయకులు శివ నాగయ్య,ఖాదర్, రైతు సంగం నాయకులు ఇమామ్, ఏఐటీయుసి అధ్య క్షులు కుల్లాయి స్వామి,ఆటో యూనియన్ నాయకులు నాగాంజనేయులు, శివ,కార్తీక్,రవి,ఎరుకలు హుసేని, సీపీఎం మండల కార్యదర్శి సుబ్బయ్య, పాల్గొన్నారు.

బేతంచెర్ల రూరల్ : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వైయస్సార్ పార్టీ వ్యతిరేక మైతే వామపక్ష పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు ఎందుకు...?స్థానిక బేతంచర్ల పట్టణంలోఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఏలియా అధ్యక్షతన విశాఖ ఉక్కు ప్రైవేటుకను వ్యతిరేకిస్తూ పాత బస్టాండ్‌లో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ మండల కార్యదర్శి వై.భార్గవ్ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎర్రగుడి రాముడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ఏఐటీయూసీ నాయకులు తిరుమలేశు మారుతి సూరి సాయి మధు కిరణ్ ఎల్లకృష్ణ శ్రీకర్ మధు ప్రదీప్ విజయ్ కార్మికులు పాల్గొన్నారు.

విలేకరుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు :దేశంలో ప్రజాస్వామ్యం బ్రతికి బట్ట కట్టాలంటే పత్రిక స్వేచ్ఛ చాలా అవసరమని,నిజాన్ని నిర్భయంగా రాసే పాత్రికేలకు స్వేచ్ఛ ఉండాలి అని సీపీఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి, ఏపీయూడబ్ల్యూజే నాయకులు నాగేష్, లాయర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవమును నందికొట్కూరు పాత్రికేయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది. మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా నాయకులు రఘు రామమూర్తి, ఏపీయూడబ్ల్యూజే నాయకులు నాగేష్,లాయర్ వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ నాయకులు నరసింహులు సంయుక్తంగా ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ కేకును కట్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అతిపెద్ద దేశమైన భారతదేశంలో ప్రజాస్వామ్యం విరజిల్లాలంటే పత్రిక స్వేచ్ఛ చాలా అవసరమని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రిక మరియు మీడియా పనిచేస్తున్నాయని ప్రజా సంక్షేమంలో పాత్రికేయుల పాత్ర ఎంతో ఉందని అలాంటి పాత్రికేయులపై దాడులు సరికావని హెచ్చరించారు. సమాజ శ్రేయస్సుకోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న పాత్రికేయుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. పాత్రికేయుల సమస్యలపై ప్రభుత్వాలు పునరాలోచించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఏసి సెల్ నాయకులు కాటిపోగు నాగ సురేష్, టిడిపి మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వసుల శ్రీనివాస నాయుడు పాత్రికేయులు మరియు మీడియా మిత్రులు పల్లె వెలుగు రిపోర్టర్ జయరాజు, తెలుగు ప్రభ ఇంచార్జ్ గోపి, సూర్య దినపత్రిక రిపోర్టర్ రామకృష్ణ, 10టీవీ జలీల్, ప్రైమ్ 9నాగరాజు, ప్రజాశక్తి రిపోర్టర్ స్వామన్న, తెలుగు ప్రభ రిపోర్టర్ సుధాకర్, పల్లెవాణి రిపోర్టర్ ఉమర్ బాషా, మనం రిపోర్టర్ చిన్న మారెన్న, ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామికి 40లక్షలతో రథం

విశాలాంధ్ర - అవుకు : అవుకు పట్టణంలో వెలిసిన భూలక్ష్మి చెన్నకేశవ స్వామి ప్రత్యేకంగా రథమును చేయిస్తున్నట్లు స్వర్గీయ చల్లా రామకృష్ణారెడ్డి తనయుడు వైసీపీ యువ నాయకుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి బుధవారం తెలిపారు. చల్లా కార్యాలయంలో పట్టణ మాజీ సర్పంచ్ చల్లా అమర్నాథ్ రెడ్డితో కలిసి రథము తయారు చేయు కార్యక్రమం మొదలు పెట్టేందుకు తయారీదారులకు బుధవారం అడ్వాన్సను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చల్లా విగ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చెన్నకేశవ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఉపయోగించే రథము శిథిలావస్థకు చేరుకోవడంతో తన సొంత నిధులు వెచ్చించి 40లక్షల రూపాయలతో తమిళనాడులో ప్రత్యేక నిపుణులచే రథాన్ని కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో చేయిస్తున్నట్లు గతంలో హామీ ఇచ్చినానని ఇచ్చిన మాట ప్రకారంగా ఈరోజు చెన్నకేశవ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం ప్రారంభం రోజున తయారీదారులను పిలిపించి అడ్వాన్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వచ్చే సంవత్సరం జరిగే స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం సమయానికి రథాన్ని పూర్తిచేసే విధంగా ఆ చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

ఉపాధి కూలీ మృతి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలోని కాకలవాడ గ్రామానికి చెందిన ఉపాధి కూలీ సింగిరప్పలక్ష్మీదేవి (73)మృతి చెందింది. బుధవారం రోజులాగానే గ్రామ సమీపంలోని కర్ర హర్షవర్ధన్ రెడ్డికి సంబంధించిన ఫీల్డ్ ఛానల్లో పూడిక తీత పనులకు వెళ్లారు.పనులు చేస్తున్న తరుణంలో ఆమెకు వాంతులు కావడంతో వెంటనే అపస్మారస్థితిలోకి చేరుకుంది. గమనించిన కూలీలు108 వాహనంకు ఫోన్ చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో స్పృహ కోల్పోవడంతో వాహనం వచ్చే సమయానికే కూలి మృత్యువాత పడింది. విషయం తెలుసుకున్న ఉపాధి ఏపీఓ రవి ప్రకాష్, సిబ్బంది గ్రామానికి చేరుకొని మృదేహానికి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఉపాధి కూలీ పనికి వెళ్లి అనంత లోకానికి వెళ్లడంతో కుటుంబ సభ్యుల రోదన పలువురిని కంటతడి పెట్టించింది.

చెన్నకేశవునికి పల్లకి బహుకరణ

విశాలాంధ్ర - అవుకు : పట్టణంలోని కోటా వీధిలో వెలసిన భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారికి టేకుతో చేయించిన పల్లకీని వైసీపీ నాయకుడు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం బహుకరించారు. స్వామివారి పల్లకిని శ్రీనివాసరెడ్డి ఇంటి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మేళతాళాలలో ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆలయంకు చేరుకు న్నారు. పిఎసిఎస్ చైర్మన్ చల్లా విజయభాస్కర్ రెడ్డి, వైసీపీ యువ నాయకుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, రాజ వంశీయుడు నంద్యాల త్రివిక్రమ వర్మ, దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీధర్ రెడ్డి ల సమక్షంలో పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి పల్లకిని రైతు సంఘం వారికి అప్పగించారు. ఆలయంలో పూజారులు పల్లకికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భ ంగా పల్లకిని కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో ప్రత్యేక నిపు ణులతో మూడు లక్షల రూపాయలు వెచ్చించి టేకుతో తయారు చేయించినట్లు తెలిపారు. రైతు సంఘం పెద్దలు బసెట్టి శ్రీరాములు, గనిరాయుడు, జక్కా బాలుడు, మేడం సతీష్ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని శ్రీ శ్రీ చౌడేశ్వరి మాత ఫంక్షన్ హాల్ నందు మాజీ ఎంపిటిసి సోమశేఖర్ కూతురు వివాహ మహోత్సవంలో శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని ఎస్ ఎల్ వి ఫంక్షన్ హాల్ నందు వైసీపీ నాయకులు హరినాథ్‌గౌడ్ కుమారుడి వివాహ మహోత్సవంలో శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డిపాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్‌కౌన్సిలర్లు,పట్టణ,గ్రామనాయకులుకార్యకర్తలుపాల్గొన్నారు

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 04, మే 2023

డిఎస్పీగా బి.సీతారాముడు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు కొత్త డిఎస్పీగా బి.సీతారాముడు బుధవారం స్థానిక రూరల్ సిఐ.కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముందుగా కొత్తగావచ్చిన ఆయనకు మంత్రాలయం సిఐ. శ్రీనివాసులు, పట్టణ సిఐ.మధుసూదన్,రూరల్ సిఐ. మోహన్ రెడ్డి, కోసిగి సిఐ ఎలిసా, ఏస్ఐలు ఎమ్మిగనూరు పట్టణ ఏస్ఐ మస్తాన్‌వలి, రూరల్ ఎస్ఐ నిరంజనరెడ్డి, మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్, గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి,నందవరం ఏస్ఐ మహేష్‌లు కలసి పుష్ప గుచ్ఛలతో స్వాగతం పలికారు. అనంతరం డిఎస్పీ. బి.సీతారాముడు విలేకరులతో మాట్లాడుతూ నా సొంత గ్రామం బాపట్ల జిల్లా చీరాల గ్రామమని నేను పనిచేసింది ఎక్కువగా గుంటూర్ ప్రాంతంలో విధులు చేపట్టానని, ప్రస్తుతం గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ పనిచేస్తూ డిఎస్పీగా ప్రమోషన్ ఇచ్చి ఇక్కడకు పంపారని తెలిపారు.

కోడుమూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - కోడుమూరు : నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయిస్తామని హామీని ఎప్పుడు నెరవేస్తారంటూ యువగళం పాదయాత్రలో భాగంగా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కలిసి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కోడుమూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతూ చదువులను మధ్యలోనే మానేస్తున్నారు.కొంతమంది విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో డబ్బులు కట్టి చదవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులు చదువులను దృష్టిలో ఉంచుకొని టిడిపి అధికారంలోకి వచ్చినాకైనా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కోడుమూరు పట్టణంలో ఉన్న రెండు బీసీ బాలుర పాఠశాల,కళాశాల వసతి గృహాలను మూసి వేయడం వలన పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతూ అద్దె భవనాల్లోన రూము రెండ్లు కట్టుకుంటూ చదువును కొనసాగిస్తున్నారు.బీసీ హాస్టల్ ను పున:ప్రారంభించాలని లేనిపక్షంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కోడుమూరు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులందరినీ సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

సరిహద్దులోని మద్యం దుకాణాలు బంద్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్ణాటక రాష్ట్ర సరిహద్దులోని మద్యం దుకాణాలను ఈనెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. కర్ణాటక రాష్ట్రంలో ఈనెల 10వ తేదీన శాసనసభ నియోజకవర్గాలకు సాధారణ ఎన్నికలు జరుగుతున్నందున శాంతి భద్రతల కొరకు గాను ఈనెల 8వ తేదీ సాయంకాలం 6గంటల నుండి పదవ తేదీ సాయంకాలం 6 గంటల వరకు కర్నూలు జిల్లాలో కర్ణాటక రాష్ట్ర సరిహద్దులోని ఐదు కిలోమీటర్ల లోపల ఉన్న మద్యం షాపులను మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

నూతన లోకాయుక్త వెబ్‌సైట్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : లోకాయుక్త కార్యాలయానికి సంబంధించి అధికారిక వెబ్సైట్‌ను జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి ప్రారంభించారు. బుధవారం లోకాయుక్త కార్యాలయంలో అధికారిక వెబ్సైట్ ను జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ లోకాయుక్త కార్యాలయానికి సంబంధించి అధికారిక వెబ్సైట్ ను ప్రారంభించడం జరిగిందని, గతంలో ఉమ్మడి రాష్ట్రాలకు సంబంధించి ఒకే అధికారిక వెబ్సైట్ ఉండేదని, కానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి ప్రత్యేకంగా వెబ్సైట్ ఏర్పాటు చేసి ఈ రోజు అధికారికంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ వెబ్సైట్‌లో లోకాయుక్త కు సంబంధించి నియమ నిబంధనలు గురించి పూర్తి స్థాయిలో వివరాలు ఉంటాయని వివరించారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకాయుక్త సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - బనగానపల్లి : నంద్యాల జిల్లా మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన చౌడేశ్వరి దేవిని హైకోర్టు న్యాయమూర్తి శ్యాంసుందర్ కుటుంబ సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో కార్యనిర్వాహణాధికారి వీఎల్‌ఎం రామానుజన్ స్వాగతం పలికి అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీవో, డోన్ డి.ఎస్.పి, సీఐ పులిశేఖర్,ఎస్సై రామాంజనేయరెడ్డి ,మాజీ చైర్మన్ పి.ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ,రెవిన్యూ శాఖ ఆర్ఐ, బనగానపల్లె కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు.బుధవారం ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక చదువుల రామయ్య భవనంలో ఘనంగా నిర్వహించారు. ఏఐవైఎఫ్ పతాకాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు, తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, నిత్యావసర వస్తువుల ధరలను పూర్తిగా తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను సామాన్య ప్రజలు ఏమి కొనలేని విధంగా విపరీతంగా పెంచేసారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి, అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయిన కూడా ఇచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులన్నిటికీ నోటిఫికేషన్ విడుదల చేసి, వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు పెద్దయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి హనుమేష్, నాయకులు చిరంజీవి, మహేష్, వినోద్, నజీర్, రషీద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిటౌన్ : నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యు. కారుమంచి అన్నారు. బుధవారం ఏఐవైఎఫ్ 64వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్. సుదర్శన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విద్యార్థి,యువజనులు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన అనంతరం విస్మరించాయన్నారు. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగ సీట్లను భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేసి మోడీకి వత్తాసు పలుకుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగ యువతను విస్మరించిన ఏ రాజకీయ పార్టీ ఇంతవరకు అధికారం నిలబెట్టుకోలేదని తెలిపారు.నిరుద్యోగ భృతితో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గిరిమల్లప్ప, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఏ.విజయ్, ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి వై.టి. భీమేష్, ఏఐవైఎఫ్ పట్టణ మండల అధ్యక్షులు రమేష్ కుమార్, అంజిత్‌గౌడ్, నాయకులు లింగప్ప, మల్లికార్జున, తిప్పయ్య, వెంకటేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

బ్యూరో కర్నూలు : ఏఐవైఎఫ్ 64 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక సిఆర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏఐవైఎఫ్ పథకాన్ని ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి ఆవిష్కరించి కేక్ కట్ చేసిన అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న అధ్యక్షత వహించినకార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్,సీపీఐ నగర సహాయ కార్యదర్శి మహేష్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి రామంజి, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులుబాబయ్య, నగరనాయకులు చిన్నకాసిం, చంద్రుడు, హుస్సేన్ సాహెబ్,రామచంద్రుడు, శ్రీకాంత్, అశోక్, నబిసాహెబ్, చరణ్, శంకర్,కుమార్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, జిల్లా ఉపాధ్యక్షుడు శరత్‌కుమార్,నగర కార్యదర్శి మునిస్వామి, హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం, శ్రీకాంత్, నాగేంద్ర, ఆనంద్, పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 64 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏఐవైఎఫ్ తాలూకా సమితి ఆధ్వర్యంలో కలుగొట్ల గ్రామం అంబేద్కర్ సర్కిల్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏఐవైఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు మాధవ్ ఉపాధ్యక్షులు ఆనందు నరసింలు జీవ బెజ్జి అశోక్ రవి మాధవరావు డానియల్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి : రాష్ట్రంలోని విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అంగిడి వీరేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, లక్ష్మన్నలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆస్పరి, కైరిప్పుల గ్రామాలలో ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆస్పరిలో సీపీఐ కార్యాలయం ముందు మాజీ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విరుపాక్షి, కైరిప్పుల గ్రామంలో మాజీ ఏఐవైఎఫ్ నాయకులు ఉపసర్పంచ్ వెంకటేష్, మారెన్నల చేతులు మీదుగా ఏఐవైఎఫ్ పథకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, ఏఐవైఎఫ్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి రంగప్ప, మండల సహాయ కార్యదర్శి దస్తగిరి, మండల ఉపాధ్యక్షులు లేపాక్షి రెడ్డి, మండల నాయకులు దస్తగిరి, రామాంజిని, వీరేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకించండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉన్న విశాఖ ఉక్కును ప్రవేటీకరించాలనే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప,సిఐటియు జిల్లా ప్రధాన ఎం.డి.అంజిబాబు ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన రాస్తారోకో కార్యక్రమాల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. సిఐటియు న్యూసిటీ కమిటీ కార్యదర్శి సాయిబాబా ఏఐటీయూసీ నగరఅధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 32మంది ఆత్మ బలిదానంతో ఏర్పడిన విశాఖ ఉక్కును ప్రైవేటుకరించడం ఏమాత్రం సరైనది కాదని వారు విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించవద్దని ఎనిమిది వందల రోజులుగా కార్మికులు ఉద్యమం చేస్తుంటే ఏమాత్రం పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్లడం సరికాదని వారు విమర్శించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వారు అన్నారు నరేంద్ర మోడీ అదానికి విశాఖ ఉక్కును కారుచౌక్కగా కట్టబెట్టాలని ప్రయత్నం చేస్తున్నాడని నరేంద్ర మోడీ చేస్తున్న విధానాలు సరైనవి కావని వారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షమా మోడీ పక్షమా తెలుసుకోవాలని కోరారు. విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఏకం కావాలని వారు కోరారు. టీడీపీ జనసేన పార్టీలు విశాఖ ఉక్కు కోసం ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు కోరారు. కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి విశాఖపట్నం వచ్చి ఉదయం విలేకరుల సమావేశంలో విశాఖ ఉక్కు ప్రైవేటే కరణ చేయమని చెప్పి సాయంత్రం కాగానే ఢిల్లీలో విశాఖను ప్రైవేటీకరిస్తామని చెప్పడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. లక్ష మంది ఉద్యోగులు విశాఖ ఉక్కు మీ ఆధారం చేసుకుని జీవిస్తున్నారని అటువంటి స్టీల్ ప్లాంట్ ను అమ్మడం సరైనది కాదని వారు విమర్శించారు.ఈ రాస్తారోకో కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, సిఐటియు జిల్లా నాయకులు బి.రామాంజనేయులు, జె నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు రామాంజినీ, రేణుక పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్‌లో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఏఐటీయూసీ తాలూకా గౌరవ అధ్యక్షులు ఎం.సత్తన్న, తాలూకా కార్యదర్శి బాలరాజు తెలిపారు. వారు మాట్లాడుతూ 32మంది ప్రాణ త్యాగాలతో ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారంను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బిటి చిన్నన్న, పార్టీ ప్రజాసంఘాల నాయకులు

శాంతప్ప, అమృత రాజు,మునీర్, వీరేంద్ర,మాదన్న, ఇర్ఫాన్, రమేష్, మహానంది, డేవిడ్, విజయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆస్పరి : ఐదు కోట్ల ఆంధ్రుల గుండె చప్పుడు అయినా విశాఖ ఉక్కును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం దారుణమని తక్షణమే విరమించుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. సీపీఐ సీనియర్ నాయకులు కె. ఉరుకుందప్ప, బ్రహ్మయ్య, బి.ఉరుకుందప్ప, సీపీఐ నాయకులు రామాంజనేయ, రంగప్ప, వీరేషు,లేపాక్షి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రమేషు, దస్తగిరి, ఓంకారం, దస్తగిరి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలు నగరంలో 17,47,49,50,51 వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు జరగనున్నాయి. రూ.3.44 కోట్ల నగర పాలక సంస్థ సాధారణ, 15వ ఆర్థిక సంఘం నిధులతో జరుగనున్న ఈ శంకుస్థాపనలకు నగర మేయర్ బి.వై. రామయ్య ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, ఎంపి సంజీవ్ కుమార్, కమిషనర్ భార్గవ్ తేజ హాజరుకానున్నారు. ప్రధానంగా సంకల్ బాగ్ తుంగభద్ర నది ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పుతూ వాకింగ్, సైకిల్ ట్రాక్స్, గ్రీనరీ, బెంచీలు వంటి నిర్మాణానికి అలాగే మిగతా వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైన్స్ ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నారు. కావున ప్రజలంతా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

పెళ్లికి హాజరైన పలువురు రాజకీయ నాయకులు

విశాలాంధ్ర - హొళగుంద : సిద్దేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ మరియు మాజీ సర్పంచ్ రాజా పంపనగౌడ్ ,రాజా హేమావతి రెండవ కుమారుడు రాజా హరీష్ గౌడ్ మరియు రాజా తన్వి వివాహం బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు ఘనంగా జరిగింది .స్థానిక సిద్దేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో నిర్వహించిన రిసెప్షన్‌లో రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున,మాజీ ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ బి వీరభద్ర గౌడ్ ,రిసెప్షన్ కు హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఘనంగా ఆశీర్వదించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవిశెట్టి ప్రకాష్, సిరుగుప్ప ఎమ్మెల్యే ఎమ్మెస్ సోమలింగప్ప, సిరుగుప్ప పిఆర్డి బ్యాంకు చైర్మన్ చౌక్కా బసవన్న గౌడ్,టీడీపీ నాయకుడు వైకుంఠం ప్రసాద్ ఇతర ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు హాజరై వేరువేరుగా నూతన వధు వరులను ఆశీర్వదించారు.

చెక్‌పోస్ట్ వద్ద నిఘా

విశాలాంధ్ర - హొళగుంద : కర్ణాటక రాష్ట్రంలో ఈనెల 10వన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బళ్ళారి సిరుగుప్ప కంప్లిహొస్పేట్ రాయచూర్ సింధనూర్ మానవి తదితర అసెంబ్లీ ఎన్నికల్లో ఆయాపార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు కాంగ్రెస్ బిజెపి జెడిఎస్ స్వతంత్ర విద్యార్థుల తరపు నుండి ఎన్నికల ప్రచారం చేస్తూ పార్టీ ప్రణాళికలను అభివృద్ధిని ప్రజలకు వివరించినట్లు నాయకులు తెలిపారు బళ్లారి సిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న నారా భరత్ రెడ్డి మోకా అసెంబ్లీ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలిచిన గుమ్మనూరు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కుప్పం అభివృద్ధికి ఏం చేశారు

విశాలాంధ్ర - ప్యాపిలి : ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా చంద్రబాబు నాయుడు గెలుపొంది కుప్పం నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేశారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఆయన కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో లోకేష్ పనికిరాని మాటలు మాట్లాడడం సమంజసం కాదని వాళ్ళ నాన్న చంద్రబాబు నాయుడు8సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది కుప్పం నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత డోన్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందింది అన్నారు. రూ 300 కోట్లతో నిర్మిస్తున్న వాటర్ గ్రిడ్ ద్వారా నియోజకవర్గంలో ఇంటింటికి తాగునీరు అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నామ న్నారు. సింగిల్ విండో అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన బోరెడ్డి రామును మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి చంద్రపల్లి నుంచి పి ఆర్ పల్లి వరకు పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి, ప్యాపిలి సర్పంచ్ లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, వైకాపా నాయకులు బోరెడి పుల్లారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం... అధైర్య పడవద్దు

విశాలాంధ్ర - అవుకు : నంద్యాల జిల్లా అవుకు పట్టణానికి చెందిన గొడుగు ఈశ్వరయ్య గత కొంతకాలంగా కిడ్నీ, షుగరు సంబంధితతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బలిసి సంఘం పెద్దమనుషులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా అధైర్యపడవద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బలిజ సంఘం అధ్యక్షు డు కును కుంట్ల రమణ, సెక్రటరీ పొన్నపాటిరమణ, జాయింట్ సెక్రెటరీ వేటూరి రమణ ల ఆధ్వర్యంలో గొడుగు ఈశ్వరయ్యకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. సంఘం ట్రెజరీ జక్కా మధు, సలహాదారుడు శనిగల వెంకటేశ్వర్లు, దొర్నిపాటి వరప్రసాద్, ఎల్లనూరు సుబ్బయ్య, కాపు సంక్షేమ సంఘం నంద్యాల పార్లమెంటు అధ్యక్షుడు గుర్రాల రామాంజనే యులు, గాజుల కృష్ణకుమార్, కోనేటి శ్రీనివాసులు, సంఘం సభ్యులు బుగ్గ నాగార్జున, దాసరి వెంకటేశ్వర్లు, కోన మురళి,అరవిందు, దాది రమణ, మునిమడుగు రంగడు, రవి ప్రకాష్, జయనాగేంద్రప్రసాద్, కంపిలి శ్రీనివాసులు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం జగన్

విశాలాంధ్ర - హొళగుంద : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు అన్నారు. మండల సింగిల్ విండో నూతన కార్యాలయానికి బుధవారం దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు భూమి పూజ చేసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారంగా రైతులకు రైతు భరోసా పంట నష్టపరిహారం ఇన్‌పుడ్ సబ్సిడీలు బ్యాంకు రుణాలు 0 వడ్డీ తోపాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని కొనియాడారు. మండల సింగిల్ విండో చైర్మన్ ఎం మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు. వైకాపా తాలూకా ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి .సహకారంతో ఆప్కా బ్యాంకు ద్వారా 11 లక్షలు రూపాయలు రుణాలు పొంది నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని వారి సహాయ సహకారాలను మర్చిపోలేమ న్నారు .

దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులకు సింగల్ విండో చైర్మన్ ఎం మల్లికార్జున ,సీఈవో నీలకంఠయ్య స్వామి సిబ్బంది పూలమాలు వేసి దృశ్యాలు కప్పి ఘనంగా సన్మానించారు. బ్యాంకు మేనేజర్లు మాన్తేష్ సూపర్వైజర్ ఇమ్మానియేల్, సింగల్ విండో మెంబర్లు డి లక్ష్మీ ,ఎం సహిరాబాను, ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా, ఎంపీటీసీలుమల్లికార్జున,శివన్న,ఉరుకుందప్ప ప్రజలుపాల్గొన్నారు.

జగన్ మెప్పుకోసమే ఎమ్మెల్యే నిరసన

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : కోడుమూరు శాసన సభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి మెప్పుకోసమే.. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా నిరసన తెలిపారని, ఇలా శాసన సభ్యునిగా నిరసన తెలపడం సరైనది కాదని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌బాబుకు ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళితులను అడ్డుపెట్టి, రెచ్చగొట్టి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత పది రోజుల క్రితం రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్‌కుమార్ చంద్రబాబు పర్యటన అడ్డుకోవడానికి అర్థ నగ్నంగా మంత్రి స్థాయిలో నిరసన తెలిపి దళితుల ఆత్మ గౌరవాన్ని కించపరిచారని, నేడు కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ నారా లోకేష్ దళితులకు క్షమాపణ చెప్పాలని నిరసన తెలియజేయడం వెనక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ కు దళితులపై ప్రేమ ఉంటే జగన్ సర్కారులో డాక్టర్ సుధాకర్ వదులుకొని డాక్టర్ అచ్చన్న వరకు జరిగిన హత్యలను ఒక దళిత ఎమ్మెల్యేగా డాక్టర్‌గా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.అసెంబ్లీలో...ప్రశ్నించకపోవడం దారుణమన్నారు. తెలుగుదేశం పార్టీ హయంలోనే చంద్రబాబు సహకారంతోనే దళిత గిరిజనుల అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ పున్నయ్యను నియమించి సంస్కరణలు తీసుకురావడమే కాకుండా, బాలయోగిని లోకసభ స్పీకర్‌గా, ప్రతిభాభారతిని అసెంబ్లీ స్పీకర్‌గా, రాష్ట్రపతులుగా కే. ఆర్.నారాయణ, ద్రౌపది ముర్మాల ఎంపికలో కీలక పాత్ర పోషించిన ఘనత చంద్రబాబుదేనన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులు కదిరికోట ఆదెన్న, టీడీపీ యస్. సి. సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, మాల ముని స్వామి పాల్గొన్నారు.

తేనెటీగల దాడి.. ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ముగ్గురు వ్యక్తులపై తేనె టీగలు దాడి చేశాయి. ఈ దాడిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి.. ఇందుకు సంబంధించిన వివరాలకు వెళితే కడప జిల్లా రైల్వే ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన ఆంజనేయులు, పవన్ అనే ఇద్దరు వ్యక్తులు లక్ష్మీ నరసింహా స్వామి దర్శనార్థం ఎగువ అహోబిలానికి వచ్చారు. పార్కింగ్ ఏరియాలో ఉండగా తేనెటీగలు ఒకసారిగా దాడి చేయడంతో తండ్రి ఆంజనేయులు కొడుకు పవన్‌లు గాయపడ్డారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.స్థానికులు ప్రత్యేక వాహనంలో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇది ఇలా ఉండగా తేనె టీగల దాడిలో మరో వ్యక్తికూడాగాయపడగ అతనిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు

విశాలాంధ్ర - ఆత్మకూరు రూలర్ : పట్టణ శివర్లలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది మొరుసు చెందిన దయాకర్ అనే వ్యక్తికి తీవ్ర గాయలు అయ్యాయి తీవ్ర గాయలు కావడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసువత్రికి తరలించరు ప్రమాదం పై కేసు నమోదు చేసుకొని ఆత్మకూరు పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు